# ప్రభుత్వ లెక్కల కమిటీ
# (రూల్ 249 & 250)

**కమిటీ నిర్మాణం:**

ఈ కమిటీలో పన్నెండు మంది సభ్యులు ఉంటారు. వీరిలో తొమ్మిది మంది శాసనసభ నుండి ఎన్నుకొనబడినట్టి సభ్యులు, ముగ్గురు శాసనపరిషత్తు నుండి ఎన్నుకొనబడినట్టి సభ్యులునూ ఉంటారు. ఇందుకు సంబంధించి సభాపతి రూపొందించిన నిబంధనల ప్రకారం, సింగిల్ ట్రాన్స్ ఫరబుల్ ఓటుద్వారా దామాషా ప్రాతినిధ్య సూత్రం ప్రకారం వారిని ఎన్నుకుంటారు.

**ఎన్నిక విధానం :**

ప్రభుత్వ లెక్కల కమిటీకి పన్నెండు మంది సభ్యులను ఎన్నుకోవాలని కోరుతూ శాసనసభలో ప్రతిపాదనను చేస్తారు. ప్రతిపాదనను ఆమోదించిన తర్వాత ఈ ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాన్ని ప్రకటిస్తారు. నామినేషన్లు వేయటానికి, అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోటానికి, అవసరమైతే ఎన్నిక జరగవలసిన తేదీలను నిర్ణయిస్తూ వివరాలు ఆ ప్రకటనలో తెలియజేస్తారు. నామినేషన్లు అందిన తర్వాత నామినేషన్లను దాఖలు చేసిన అభ్యర్థుల పట్టికను నోటీసు బోర్డులో ఉంచుతారు. నామినేషన్లను దాఖలు చేసిన సభ్యుల సంఖ్య ఎన్నుకోవలసిన సభ్యుల సంఖ్యకు సమానంగా ఉన్నట్లయితే, అభ్యర్థిత్వపు ఉపసంహరణ గడువు ముగిసిన వెంటనే నామినేషన్లను దాఖలు చేసిన సభ్యులు ఎన్నిక అయినట్లు ప్రకటిస్తారు. ఉపసంహరణ గడువు ముగిసిన పిమ్మట ఎన్నుకోవలసిన సభ్యుల సంఖ్యకంటే నామినేషన్లు వేసిన సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉన్నయెడల కార్యక్రమంలో నిర్ణయించిన తేదీన ఎన్నిక జరుగుతుంది. ఓట్ల లెక్కింపు ముగిసిన వెంటనే ఫలితాలను ప్రకటిస్తారు.

**అధ్యక్షుని నియామకం :**

కమిటీకి ఎన్నికయైన సభ్యులలో ఒకరిని సభాపతి ఆ కమిటీ అధ్యక్షునిగా నియమిస్తారు.

**మంత్రి కమిటీలో సభ్యుడిగా ఉండరాదు :**

మంత్రిని కమిటీ సభ్యుడుగా ఎన్నుకోరాదు. ఏ సభ్యుడైనా కమిటీకి ఎన్నిక అయిన తర్వాత మంత్రిగా నియమితమైన యెడల, అట్టి నియామకపు తేదీ నుంచి కమిటీలో ఆయన సభ్యత్వాన్ని కోల్పోతాడు.

**పదవీ కాలం:**

కమిటీ సభ్యుల పదవీకాలం ఒక సంవత్సరం. రాబోవు ఆర్థిక సంవత్సరానికిగాను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపల కమిటీకి ఎన్నికలు జరపాలి. ఏ పరిస్థితిలోనైనా ఆ విధంగా ఎన్నికలు జరపనియెడల, కొత్త సభ్యులను ఎన్నుకునే వరకు ప్రస్తుత సభ్యులు పదవిలో కొనసాగుతారు.

**కమిటీ విధులు : (రూల్ 249)**

రాష్ట్ర ప్రభుత్వ వ్యయానికై శాసనసభ మంజూరు చేసిన మొత్తాల వినియోగాన్ని తెలియజేసే లెక్కలను, రాష్ట్ర ప్రభుత్వపు సాలీనా ఆర్థిక లెక్కలను, కమిటీ తనకు ఉచితమని తోచునట్టి సభాసమక్షమందు ఉంచిన తదితర లెక్కలను పరిశీలిస్తుంది. ప్రభుత్వ లెక్కల కమిటీ రాష్ట్ర ప్రభుత్వపు ధన వినియోగపు లెక్కలను, వాటిపై కంప్రోలరు అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలను పరిశీలిస్తుంది. ఆ విధంగా వాటిని పరిశీలించే సందర్భంలో ప్రభుత్వ లెక్కల కమిటీ ఈ క్రింది విషయాలపై శ్రద్ధ వహిస్తుంది.

(1) బట్వాడా చేసినట్లు లెక్కలలో చూపిన ద్రవ్యం ఏ సర్వీసు లేక ప్రయోజనము నిమిత్తం వినియోగించడం జరిగిందో లేక ఛార్జీ చేయడం జరిగిందో, అందుకు ఏ చట్టం ప్రకారం ఆ ద్రవ్యాన్ని లభ్యమయ్యేటట్లు చేసి వినియోగం నిమిత్తం అందచేసిన సొమ్మేనా అని రూఢి చేసుకోవటం.

(2) ఏ అధికారం క్రింద ఆ సొమ్మును వ్యయం చేశారో ఆ అధికారానికి ఆ వ్యయం అనుగుణంగా ఉన్నదని రూఢిచేసుకోవటం.

(3) కాంపిటెంట్ అథారిటీ రూపొందించిన నియమాల క్రింద అందుకు సంబంధించి తయారుచేసిన నిర్దేశాలననుసరించి పున:ధన వినియోగాన్ని చేశారని రూఢిచేసుకోవటం.

సమితి అధ్యక్షుడు ఈ విషయాలకు సంబంధించి రూఢీ కాని అంశాలు అన్నింటిని శాసనసభ దృష్టికి తీసుకురావాలి. అంతేకాక ఆర్థిక

శాఖ కోరిన వ్యయం మొత్తాన్ని కూడా సభాదృష్టికి తీసుకురావాలి. ప్రభుత్వ లెక్కల కమిటీ ఈ క్రింది విషయాలను కూడా పరిశీలిస్తుంది. తయారు చేయవలెనని గవర్నరు ఆదేశించేటటువంటి లేక రాష్ట్ర ప్రభుత్వపు కార్పోరేషన్లు, వాణిజ్య ఉత్పత్తుల పథకాలు, సంస్థల, ప్రాజెక్టుల పెట్టుబడిని క్రమబద్ధం చేయుచట్టబద్ధమైన నియమావళి, నిర్దేశాల క్రింద తయారు చేసిన కార్పొరేషన్ల, వాణిజ్య ఉత్పత్తుల పథకాల, సంస్థల, ప్రాజెక్టుల ఆదాయ వ్యయాలను తెలిపే లెక్కల వివరణలను, వాటిపై బ్యాలెన్స్ షీట్లు, లాభనష్టాలు లెక్కల వివరణలతో సహా కంప్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికను ప్రభుత్వ లెక్కల కమిటీ పరిశీలిస్తుంది. గవర్నరు ఆదేశాల క్రింద లేదా రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా భారత కంప్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆడిట్ నిర్వహింవదగు స్వయంపాలనా ప్రతిపత్తిగల, పాక్షికంగా స్వయం పాలనా ప్రతిపత్తిగల మండలాల ఆదాయవ్యయాలను తెలిపే లెక్కల వివరణలను కమిటీ పరిశీలిస్తుంది. రాబడులను వేటినైనా ఆడిట్ చేయవలెనని గవర్నరు కోరిన యెడల వాటిని, స్టోరుల లెక్కలను పరిశీలించవలసిందనీ కంప్రోలర్ అండ్ ఆడిటర్ జనరలను కోరిన వాటిని గురించిన నివేదికను కమిటీ పరిశీలిస్తుంది. ఏదేని ఒక సర్వీసు నిమిత్తం సభ మంజూరు చేసిన మొత్తం కంటే యేదేని అధిక ధనం ఒక ఆర్థిక సంవత్సరంలో ఆ పనులకు వ్యయం చేసినయెడల, కమిటీ ఆయా



విషయాలను ఒక్కొక్క దానిని పరిశీలిస్తుంది. ఆ పరిస్థితులకు దారితీసిన విషయాలను కూడా పరిశీలిస్తుంది. కమిటీ తనకు ఉచితమని తోచు సిఫార్సులను చేస్తూ నివేదికను సమర్పిస్తుంది.

**నివేదిక :**

కమిటీ తాను పరిశీలించిన అంశాలపై తన నిర్ణయాలను నివేదిక రూపంలో తయారు చేసి సభకు సమర్పిస్తుంది.

**నివేదికలపై తీసుకున్న చర్యలు :**

నివేదికను ఉభయసభలకు సమర్పించిన పిమ్మట, ఆ నివేదికలో వున్న సిఫార్సులపై చర్యలను తీసుకునేందుకు ఆ నివేదికను పంపిన తేదీ నుండి ఆరు నెలల్లోగా, నివేదికలోని సిఫార్సులపై తీసుకున్న చర్యలకు, సంబంధించిన నివేదికను ప్రభుత్వం తప్పనిసరిగా ఉభయ సభలకు సమర్పించాలి.

**కమిటీ పరిశీలనలో వున్న విషయం పట్ల సభ్యునికిగల ప్రయోజనమును తెలియపరచుట:**

కమిటీ పరిశీలించబోయే అంశంలో కమిటీ సభ్యునికి వ్యక్తిగతమైన, ఆర్థిక పరమైన ప్రత్యక్ష ప్రయోజనం ఉన్నప్పుడు ఆ విషయాన్ని అఫిడవిట్ రూపంలో కమిటీ ఛైర్మన్ ద్వారా సభాపతికి సభ్యుడు / సభ్యురాలు తెలియపరచాలి.



# 14

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్య విధానం సంపుటి

## ప్రభుత్వ లెక్కల కమిటీ




ఆంధ్రప్రదేశ్ శాసన మండలి
సచివాలయం, వెలగపూడి, అమరావతి.